## జాగ్రత్త

కవరు విప్పుతుంటే అతని చేతులు వణికాయి.

'ప్రియమైన......'

గదిలో ట్యూబ్‌లైట్ కాంతి 'టిక్' మని శబ్దంచేస్తూ పరుచుకుంది.

రమణ ఉలిక్కి పడి తల ఎత్తాడు.

ఎదురుగా చేతులు కట్టుకొని నిలుచుని ఉంది రేణుక. ఆమె కళ్ళు ఎర్రగా ఉన్నాయి. పచ్చి డ్రాయర్‌లో చేతులుపెట్టి పెద్ద ఇన్‌లాండు కవర్ల కట్ట తీసి అతని ముందు పడేసింది.

హౌ డేర్ షి యీస్? కోపంతో రమణ తల్లో నరాలు చిట్లిపోతున్నాయి.

అయినా కవర్లు చేతులోకి తీసుకొని చూసాడు.

ఆశ్చర్యంతో అతని కళ్ళు పెద్దవయాయి.

ఒక్కొక్క కవరు మీద ఒక్కొక్క పేరు:సంపత్, సంగీత్, మదన్ మాధవ్ ......ఇలా!

చేతిలో తెరిచి పటుకున్న ఉత్తరంలోని అక్షరాల వెంట అతని కళ్ళు పరుగులు పెట్టాయి.

"వెంకటేశ్వరుని లీలల గురించి నాకో ఉత్తరం వచ్చింది. అది చదివిన వాళ్ళు, చూసిన వాళ్ళు ఆదే మాటర్‌ని వందమందికి ఉత్తరాలు వ్రాయాలి. ఆ ఉత్తరాలు అందుకున్న ఒక్కొక్కళ్ళు వందేసి మందికి మళ్ళీ ఉత్తరాలు వ్రాయాలి. ఒకే? మళ్ళీ తిరిగి నాకే వ్రాసే మహానుభావులుకొందరున్నారు. అందుకని పెన్ ఫ్రెండ్స్ కోసం పత్రికలలో పేర్లిచ్చేవాళ్ళ ఎడ్రసులకి రాస్తున్నాను. మీరూ రేపు ఒక నూరు ఇన్‌లాండు కవర్లు కొని వ్రాయండి" అంది రేణుక.

రమణ గుటకలు మింగాడు, "నేనా? ఎందుకు?"

"మీరు చదివారుగా. అందుకు! లేకపోతే ఆ దేవుడికి ఆగ్రహం వస్తుంది తెలుసాండి" అన్నది.

# మినీ కథ

## పదహారేళ్ళ అమ్మాయి

**చంద్రం** ఆ అమ్మాయిని చూడటం అది రెండోసారి: బస్సు దిగిన వెంటనే చూశాడు. విచిత్రచూపులు చూస్తూ నిల్చోనుంది ఆ అమ్మాయి! పదహారేళ్ళుంటాయేమో. అమాయకత్వం మొహంమీద కొట్టొచ్చినట్లు కనపడుతోంది. లేత బుగ్గలు, ఎర్రని పెదవులు, నిమ్నోన్నత శిఖరాలు, సన్నటి నడుం, పొడవైన కాళ్ళు అన్నీ వెరసి ఏ గ్రీకు శిల్పంలానో ఉంది.

సిగరెట్ వెలిగించుకుంటూ మరోసారి చూశాడు చంద్రం. ఆ అమ్మాయి ఒంటరిగా ఉందనే ధైర్యంతో ఇద్దరు రోమియోలు వెకిలిచేష్టలు ప్రారంభించారు. అలా అని చంద్రం అపరప్రవరాఖ్యుడేం కాదు. చంద్రంకు పిట్టల వేటంటే చాలా ఇష్టం. పిట్టలంటే మామూలు పట్టణాల్లో కన్పించేవే కాక పల్లెటూరివి అయితే మరీ ఇష్టం!

ఇపుడా అమ్మాయిని రూమ్‌కు తీస్కెళ్ళాలనే కోరిక క్షణ క్షణానికి బలమై కాళ్ళను కట్టేసింది.

ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లుగా ఉందా అమ్మాయి. ఎంతకీ కదలకపోవడంతో రోమియోలు మరింతధైర్యంతో ఆమెను తాకుతూ నిల్చోవడానికి విజృంభించేరు. అయితే చంద్రం మెల్లగా వెళ్ళి ఆమె ప్రక్కనే నిల్చునేసరికి తమ విజృంభణను విరమించుకొని తమదారిన వెళ్ళిపోయారు రోమియోలు.

"ఏ ఊరునుండొచ్చావమ్మాయి?" అడిగాడు చంద్రం.

"బెజవాడనుండండి" భయం భయంగా చెప్పింది.

"ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్టున్నావు?" చొరవగా అడిగాడు.

"మా బాబాయికోసమండి. ఇంకా రాలేదు." చెప్పింది ఆ పదహారేళ్ళ అమ్మాయి.

ఇంకో అరగంట అలా మాట్లాడుతూనే గడిపాడు చంద్రం. "చూడు అమ్మాయి! నేను నా రూమ్‌కెళ్తున్నాను. నీవూ నాతో పాటూ రా. రాత్రికి అక్కడే పడుకొని తెల్లవారేక మీ బాబాయిని కలుద్దువుగాని" వీలైనంత మృదువుగా చెప్పాడు చంద్రం.

"నమ్మింది. అమ్మయ్య! పదహారేళ్ళ పరువాలు ఈరోజు రాత్రి విందు!! ఎప్పుడూ రుచి చూడలేదు. ఎలాఉంటుందో? ఎప్పుడూ కేసులేగాని ఇలాంటి కంట్రీ బ్యూటీస్ దొరకలేదు" స్వగతంలో అనుకొన్నాడు చంద్రం.

* * *

స్వర్గం ఎలా ఉంటుందో ఆరాత్రి చూశాడు. మొదటి అనుభవమేమో చాలా భయపడిపోయిందా పదహారేళ్ళ అమ్మాయి. ఆ అమాయకమైన మొహం చూసాక ఓ పచ్చి నిజం చెప్పాలనిపించింది చంద్రానికి.

"చూడు అమ్మాయి, మరో తొమ్మిది నెలలు తరువాత నీకు కొడుకు పుడతాడు. వాడికి నా పేరెట్టుకో" చేతిలో వంద రూపాయలు పెడ్తూ అన్నాడు చంద్రం.

బట్టలన్నీ సర్దుకొని వెళ్తూ అందా అమ్మాయి. "నాకు కొడుకు పుట్టే సంగతలా ఉంచు. మరో తొమ్మిదిరోజులు పోయాక నీకు మచ్చలు లేస్తాయి. వాటికి సిఫిలిస్ అని పేరెట్టుకో" అన్నది ముసిముసిగా నవ్వుతూ.

**- ఎ. ఎస్. రాజశేఖర్**
(అనంతపురం)